తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 181 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 06 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




## నేటి నుంచి లబ్ధిదారుల నమోదు

# ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ఆవిష్కరణ

- ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల నమోదు
- మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు



# భారత్‌లో పెద్దమొత్తంలో పెట్టుబడులు పెడతాం

ఢిల్లీ / శాసనసభ : భారత్‌లో పెద్దమొత్తంలో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'మేక్ ఇన్ ఇండియా' పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాస్కోలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో పుతిన్ పేర్కొన్నారు. మోదీ 'ఇండియా ఫస్ట్' విధానాన్ని ఆయన ప్రశంసించారు. ' మేక్ ఇన్ ఇండియా' నిర్ణయం ప్రపంచ దేశాల్లో భారత్‌ను ఏ స్థాయికి తీసుకెళ్లిందో వివరించారు. దేశాభివృద్ధికి ఆయన నిర్ణయాలు ఎలా దోహదం చేశాయో చెబుతూ.. మోదీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

మిగతా »»4లో

# రివెంజ్ కాదు.. పొలిటికల్ ఛేంజ్ చూస్తారు




ఢిల్లీ / శాసనసభ : రానున్న ఐదేళ్లలో ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తామని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. తన సారథ్యంలో కొలువుదీరిన ప్రభుత్వంలో ప్రజలు రాజకీయ మార్పును చూస్తారు తప్ప ప్రతీకారాన్ని కాదన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారి మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వారి ఆకాం క్షలు,ప్రేమకు అద్దంపడుతున్నాయన్నారు. సామాజిక,మౌలిక, పారిశ్రామిక రంగాల్లో ఇదే వేగంతో మహారాష్ట్రను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.

# హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి భారీగా నిధులు

శాసనసభ / హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నొవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రహదారుల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. రూ. 5,942 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే టెండర్లు పిలిచి ఈ నిధులతో పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో హెచ్-సిటీలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా ప్రభుత్వం జీహెచ్ఎంసీలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టనున్న పనులకు నిధులు మంజూరు చేసింది.



మిగతా »»4లో

# అజెండా ఆయనది.. ఆచరణ రాహుల్ గాంధీది: భాజపా విమర్శలు



ఢిల్లీ / శాసనసభ : అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నవేళ భాజపా తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ద్రోహి అంటూ భాజపా ఎంపీ సాంబిత్ పాత్రా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మిగతా »»4లో

# ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..? రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

శాసనసభ / హైదరాబాద్ : ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు.

మిగతా »»4లో





# కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

శాసనసభ / హైదరాబాద్ : భారాస నేతలకు అధికారం పోయిన తర్వాత కార్యకర్తలు గుర్తొచ్చారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి మాట్లాడే అర్హత వారికి లేదని చెప్పారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాజీనామా చేశారన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించి న మీడియా సమావేశంలో సురేఖ మాట్లాడారు. "మంత్రి కోమటిరెడ్డి గురించి గంధపు చెక్కల వ్యాపారి ఒకరు అగౌరవంగా మాట్లాడారు.

మిగతా »»4లో

# పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ పోలీసుల అదుపులో హరీశ్ రావు



శాసనసభ / హైదరాబాద్ : హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బుధవారం కేసు నమోదు చేసిన పోలీసులు..గురువారం అరెస్ట్ చేశారు. బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో తమ విధులకు ఆటంకం కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డితోపాటు మరో 20 మంది ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఉదయం కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్దకు భారీగా పోలీసులు చేరుకుని అరెస్ట్ చేశారు.

మిగతా »»4లో

# తెలంగాణకు రూ.2వేల కోట్ల కొత్త పెట్టుబడులు.. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు



శాసనసభ / హైదరాబాద్ : జీనోమ్ వ్యాలీలో రూ. 2వేల కోట్ల కొత్త పెట్టుబడులు వచ్చాయని..మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికంగా పెద్ద సంఖ్యలో పరిశ్రమలు తెలంగాణకు వచ్చాయని తెలిపారు. డిజిటల్ హెల్త్ విషయంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు.

మిగతా »»4లో

# 'హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలి'

## గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట ఎమ్మెల్సీ కవిత ఆందోళన



- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత
- హరీశ్‌రావును విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ కవిత ధర్నా

శాసనసభ / హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు.

మిగతా »»4లో

# కులాంతర వివాహం చేసుకున్న అమ్మాయిలకు రక్షణ కల్పించాలి

**నాగమణి హత్య దురదృష్టకరం**
**సొంత తమ్ముడే హత్య చేయడం బాధాకరం**
**నాగమణి భర్తకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలి**



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 05) :** కులాంతర వివాహం చేసుకున్న కానిస్టేబుల్ నాగమణి ని తన సొంత తమ్ముడే పరమేష్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తన డ్యూటీ కి వెళ్తున్న సమయంలో దారికి కాపుగాసి హత్య చేయడం అయిత్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ తీవ్రంగా ఖండించారు. గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ... కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహి ంచాలని, వివాహాలు చేసుకున్న వధూవరులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక కానిస్టేబుల్ నాగమణికి రక్షణ లేకుండా పోయిందని ఆమె మండిపడ్డారు. కులం అహంకారంతో హత్య చేయడం చాలా దారుణం అని అన్నారు. నిందితున్ని వెంటనే జీవిత ఖైదీగా విధించాలని కోరారు. ఇటువంటి ఘటనలను పునరావృత్తం కావద్దని హెచ్చరించారు. ఆమె భర్తకు ప్రభుత్వమే ఉద్యోగం కల్పించాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**టి పి సి సి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు ఆంగోత్ వెంకటేష్**



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 05) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని టి పి పి సి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు ఆంగోత్ వెంకటేష్ అన్నారు. గురువారం మండల పరిధిలో తక్కలపల్లి తండాకు చెందిన రామావత్ తిరుమల 21 వేలు, అంగోత్ మన్ని కి 6 వేలు , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సహకారంతో నిరుపేదలకు ప్రైవేట్ వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం చేయడం ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్విని చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు మాజీ ఎంపీటీసీ దేశ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ నాయక్ రమావత్ రాజేందర్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమవతి నరేందర్, రామావత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** జహీరాబాద్ స్థానిక భవిత కేంద్రంలో, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరగింది. ఈ కార్యక్రమానికి బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న ,ప్యానెల్ అడ్వకేట్లు రుద్రయ్య స్వామి, ముజహిద్ అలీ సంయుక్తంగా హాజరై నిర్వహించారు. ఈ సందర్భంగా, న్యాయవాదులు విద్యార్థులతో మాట్లాడారు. వారి అందరికీ అందుతున్న సౌకర్యాలు, సమస్యలు పై సిబ్బందితో చర్చించారు. వారికి ఎలాంటి సమస్యలు ఉంటే, తాము దృష్టికి తీసుకురావాలని, వీలైనంతవరకు సహాయం చేస్తామని చెప్పారు. అనంతరం, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్స్, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి**



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** మంత్రి దామోదర రాజనర్సింహ్మ పుట్టినరోజు సందర్భంగా, యన్. గిరిధర్ రెడ్డి సంగారెడ్డిలోని మంత్రి స్వగృహంలో గురువారం నాడు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా,యన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహ్మ, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తనదైన విధానంలో సేవలు అందిస్తూ,వైద్య రంగంలో అనేక అభివృద్ధిని సాధించారని కొనియాడారు.

# చింతపట్లలో మాదిగ జేఏసి కమిటీ ఏకగ్రీవం

**అధ్యక్షులుగా చెక్క సతీష్, ఉపాధ్యక్షులు కొండ్రు శంకర్**
**ఇంటింటి ప్రచారం నిర్వహించిన జేఏసీ నాయకులు**
**డిసెంబర్ 10న చలో ఇబ్రహీంపట్నం**





**యాచారం శాసనసభ న్యూస్ (డిసెంబర్ 05) :** డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో మాదిగల సభను విజయవంతం చేయాలని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ,ప్రొఫెసర్ కాసిం హాజరవుతున్నారని జేఏసీ నాయకులు మాజీ సర్పంచ్ లు బోడ కృష్ణ, బండిమీద కృష్ణ, బోడ ముత్యాలు,జోగ్ కృష్ణ తెలిపారు. గురువారం మండల పరిధిలో చింతపట్ల గ్రామములో ఎల్లమ్మ గుడి దేవాలయం లో జేఏసీ కమిటీని 5 మందితో ఎన్నుకున్నారు. కమిటీ అధ్య క్షులుగా చెక్క సతీష్, ఉపాధ్యక్షులుగా కొండ్రు శంకర్, ప్రధాన కార్యదర్శిగా మస్కు శేఖర్, సహాయ కార్యదర్శులు పుల్లగల్ల బాలు రాజ్,గండు రాములు ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడు తూ..మందకృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణకై సుమారు 30 సంవత్సరాల నుండి పోరాట ఫలితం దేశంలో అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు పలికారు. సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు అనుకూలం గా తీర్పు ఇచ్చింది. అయినా మాలలు వర్గీకరణను అడ్డుకోవడం తప్పుగా జేఏసీ నాయకులు తప్పు పట్టారు. అన్నదమ్ములు లాగా పాలు పంచుకోవ డంలో తప్పేముందని వారు భావించారు. ఎస్సీ వర్గీకర ణ పేరుతో ఒక మాల జాతీ అభివృద్ధి చెందాయని వారు ఆరోపించారు. మిగతా మాదిగ,ఉప కులాలు వర్గీకరణ ఫలా లు అందాలని కోరారు. ఇబ్రహీం పట్నంలో జరిగే మాదిగల బహిరంగ సభకు వేలాది మంది తర లిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మెతుకుపల్లి రమేష్,గిరి,మస్కు గణేష్,జోగు మల్లేష్, దామెర వినోద్,మచ్చ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవ వేడుకలు

**వసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన**
**మట్టితోనే మనిషి యొక్క జీవనాధారం**
**రసాయనిక ఎరువులు తగ్గించి,సేంద్రియ ఎరువులు వాడాలి**





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 05) :** మండల వ్యవసాయ శాఖ రవినాథ్ ఆధ్వర్యంలో గడ్డ మల్లయ్య గూడలో ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు. గురువారం ఈ సందర్భం గా క్రీడా సైంటిస్ట్ రవిశంకర్ మాట్లాడుతూ... రైతులకు, నేల అవశ్యకత, మట్టి నమూనా చేసుకునే విధానం, నేల పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఒక ఆరోగ్యకరమైన నేలను భవిష్యత్తు తరాలకు అందించాలని, సంకల్పంతో మట్టి వనరుల నిర్వహణ నిర్మాణం కోసం వ్యవసాయదారులను అవగాహన కల్పించాలని కోరారు. భూమి మట్టి సజీవమైనది, రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. భూసారాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా హర్షిత, విద్యా దారి, జి రాధమ్మ అగ్రికల్చర్ ఆఫీసర్, వసంత అగ్రికల్చర్ ఆఫీసర్ మాల్, సంతోష్ కుమార్ అగ్రికల్చర్ ఆఫీసర్ యాచారం, శరణ్య ఏఎం సి, ఎస్ టి ఎల్ ఇబ్రహీంపట్నం, శ్వేత ఎస్పిఓ, సాయికుమార్ ఎస్ పి ఓ, ముత్యం రాజు ఎస్ పి ఓ యాచారం, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 66 అబద్ధాలతో కాలమెల్ల తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** మంచాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాండల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దాన్నే భాషయ్య హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన ఉంటూ బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడి 6 అబద్ధాలు 66 మోసాలు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఆరు గ్యారెంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదు సంవత్సరాలలో మ్యానిఫెస్టోలో రూపొందించిన హామీలను నెరవేరుస్తానని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది కాలంలో పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచిందని అన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న రేవంత్ రెడ్డి లగచర్లలో భూ సేకరణ పేరిట రైతులపై అక్రమ కేసులు పెట్టి పోలీసులచే దాడులు చేయించడం కాంగ్రెస్ మార్క్. ప్రజాస్వామ్య పాలన నియామక పరీక్షలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు గ్రూప్ అభ్యర్థులపై దాడులు అశోక్ నగర్ దిబ్బంధం రేవంత్ సర్కార్ చేస్తున్న ప్రజల ఆంక్షల ఆందోళనలు అడ్డుకునే పోలీసులలే ఆందోళనకు దిగారంటే రేవంత్ రెడ్డి పాలన ఎంతటి నిరంకుశ తత్వం గా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు నూకం. రాజు ముదిరాజ్ , గడ్డం. రాజేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు బండి రాజు గౌడ్ , ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు యాట రమేష్ ముదిరాజ్, మండల్ నాయకులు నర్ల రమేష్,నర్ల కృష్ణ, బీజేవైఎం నాయకులు వినోద్, బూత్ అధ్యక్షులు పూర్ణ చంద్, అనీల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీస్

**- మండల విద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేత**




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** చింతపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీస్ ను గురువారం నాడు మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేశారు. అనంతరం పలు విద్యా సంఘాల అధ్యక్షులు పిఆర్టియు,యుటిఎఫ్,టిపియూఎస్ అధ్యక్షులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ అధ్యక్షులు స్పందిస్తూ మీకు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈనెల 6, 7, 9 తేదీల్లో మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తామని అనంతరం సమస్య పరిష్కారం కానీ ఎడల నిరవధిక సమ్మెకు దిగుతామని తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష మండల స్థాయి సిబ్బంది మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలన్నీ అధికారంలోకి వచ్చిన వెంటనే పిలిచి చర్చించి పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగస్తులను వారి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ఎమ్మార్సీ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది, సీఆర్పీలు, పిటిఐలు, ఐఇఆర్పిలు పాల్గొనడం జరిగింది.

# మునుగోడు మండల కేంద్రంలోని శక్తి కేంద్రం ఇన్చార్జిలా సమావేశం



**చండూర్ డిసెంబర్ 5 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండల కేంద్రము లో మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. నల్లగొండ జిల్లా కు వస్తున్న ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే జిల్లాకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య ( బొబ్బిలి), సీనియర్ నాయకులు బొల్లగిరి రమేష్, కంబంపాటి నర్సింహ, పర్శె అంతిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొలుగూరి కృష్ణ శంకర్, ఏర్పుల క్రాంతి కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, కొండ మల్లేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కారంగు సాయికుమార్, పోలే వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ రాము, పగిళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం గురువారం నాడు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని, రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డిని, కాంగ్రెస్ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గానికి కొన్ని సూచనలిస్తూ మార్కెట్ యార్డు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారికి సూచించారు.

# మద్యం విక్రయ దుకాణాలలో గుర్తు తెలియని దుండగులు చోరీ

**- 5 వేలు విలువ గల నగదు, మద్యం సీసాలు అపహరణ.**
**- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై బి. యాదయ్య.**

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** తేదీ 04 బుధవారం నాడు అర్ధరాత్రి సమయంలో చింతపల్లి మండల కేంద్రంలో నెలకొల్పిన మద్యం విక్రయ దుకాణాలైన దుర్గ వైన్స్, శ్రీ సాయి వైన్స్ అను దుకాణాలలో గుర్తుతెలియని దొంగలు పైకప్పు ద్వారా ప్రవేశించి నగదు, మద్యం బాటిళ్లను దొంగిలించారు. గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లిన మద్యం, నగదు మొత్తం విలువ 75 వేల రూపాయలు. గడిగ రాజు అను దుర్గావైన్స్ క్యాషియర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.యాదయ్య తెలిపారు.





శాసనసభ
శుక్రవారం 06 డిసెంబర్ - 2024

## మునుగోడు మండల కేంద్రంలోని శక్తి కేంద్రం ఇన్చార్జిలా సమావేశం



**చండూర్ డిసెంబర్ 5 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండల కేంద్రము లో మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. నల్లగొండ జిల్లా కు వస్తున్న ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే జిల్లాకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య ( బొబ్బిలి), సీనియర్ నాయకులు బొల్గురి రమేష్, కంబంపాటి నర్సింహ, పర్సె అంతిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొలుగూరి కృష్ణ శంకర్, ఏర్పుల క్రాంతి కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, కొండ మల్లేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కారంగు సాయికుమార్, పోలే వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ రాము, పగిళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు వేధింపులపై అవగాహన







**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలలో భాగంగా చింతపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం నాడు బాలికలపై వేధింపులు, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల ప్రభావం, పోషకాహార ప్రాముఖ్యతపై మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు చింతపల్లి ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుబాయి హాజరై మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధక చట్టాలను ప్రతి యువత అవగాహన పరుచుకొని సమాజంలో బాల బాలికలు తలఎత్తుకొని తిరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,నేటి సమాజంలో జరుగుతున్న బాలికలు, యువతులపై వేధింపులు ఆత్మహత్యాయత్నాలు, బలవన్మరణాలు తదితర వాటిపై బాలికలకు అవగాహన కల్పించారు. రోడ్డుపై వెళ్తున్న బాలికలపై జరుగుతున్న అకృత్యాలు అరికట్టాలంటే 181- 1090 నెంబర్ కు కాల్ చేసి రక్షణ పొందేలా అవగాహన ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు ఇటువంటి చట్టాలు పోలీసు శాఖ అందిస్తున్న నెంబర్లను యువతులు గుర్తించుకొని ఎక్కడైనా ఎప్పుడైనా అటువంటి సంఘటనలు జరిగిన వెంటనే ఆయా నెంబర్లకు కాల్ చేసి స్వయం రక్షణ పొందాలని సూచించారు. అంతేకాక దిశ యాప్‌లను కూడా డౌన్లోడ్ చేసుకొని రక్షణ పొందేలా చూసుకోవాలన్నారు.మహిళలపై,బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టుకునేందుకు స్వయం రక్షణ కృత్యాలను యువతలంతా నేర్చుకోవాలని అన్నారు. బాల్య వివాహం - 18 ఏళ్లలోపు వివాహం లేదా కలయిక-బాలికలపై అసమాన ప్రభావం చూపుతుంది.ఇది వారి విద్యను తగ్గిస్తుంది, వారి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుంది, వారిని హింసకు గురి చేస్తుంది, వారిని పేదరికంలో బంధిస్తుంది, వారి అవకాశాలను, సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది.అదేవిధంగా పోషకాహారం ప్రాముఖ్యత,వ్యక్తిగత పరిశుభ్రతపై అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి, సూపర్‌వైజర్లు పార్వతి, యశోద, అంజమ్మ, సఖి కౌన్సిలర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకలణ వేడుకలు



**చండూర్ డిసెంబర్ 5 (శాసనసభ న్యూస్):** గురువారం రోజు నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామ వాస్తవ్యులు కక్కునూరి వెంకటేష్ సాగర్ & పుష్పలత కుమార్తె, కుమారు ని నూతన పట్టు వస్త్రాలంకరణ ఫంక్షన్ లో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా సగర సంఘం.

## సినీ హీరో అల్లు అర్జున్‌పై చర్యలు తీసుకోవాలి

### - మాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్.



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్

**హైదరాబాద్, శాసనసభ న్యూస్ డిసెంబర్ 5 :** పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన విషాదకర ఘటన పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో రేవతి అనే మహిళ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.పెద్ద సంఖ్యలో అభిమానులు ప్రీమియర్ షోకు హాజరయ్యే పరిస్థితి తెలిసినా,సరైన ఏర్పాట్లు చేయకపోవడం,అల్లు అర్జున్ నిర్లక్ష్యంతో వ్యవహరించడం ఈ ఘటనకు కారణ మైందని ఆరోపణలు వచ్చాయి.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, “సినిమా ద్వారా వినోదం పంచాల్సిన హీరో, ఈ విషాదానికి కారణమవడం దారుణం. అల్లు అర్జున్‌పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. లేనిపక్షంలో పుష్ప 2 ప్రదర్శనను రాష్ట్రవ్యాప్తంగా అడ్డుకుంటాం” అని హెచ్చరించారు.అభిమానుల ప్రేమను దోపిడీ చేసే విధంగా టికెట్ల రేట్లను పెంచడంపై కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి. సినిమా టికెట్ల ధరలు 3 వేల రూపాయల వరకు పెంచడంతో మధ్యతరగతి ప్రేక్షకులపై ఆర్థిక భారం పడిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. మామూలు ప్రజల భద్రతకు ప్రభుత్వం ప్రతిరోజూ ఆంక్షలు విధిస్తుంటే, ప్రైవేట్ కార్యక్రమాలకు మాత్రం ఎలా అనుమతులు ఇస్తున్నారనే అంశంపై ప్రశ్నలు తలెత్తాయి.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనపై ప్రజల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. యువత, విద్యార్థులు అలాంటి ఘటనల పట్ల అవగాహన పెంచుకోవాలని, బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సమాజానికి వినోదాన్ని పంచే సినిమా విషాదం మిగల్చకూడదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడుతున్నారు.

## పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .





**ఇబ్రహీంపట్నం, శాసన సభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లో 15 కోట్ల 40 లక్షల రూపాయలతో అనేక అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు,సేవరేజ్ , కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణము పూర్తి అయిన రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్, కాన్సిలర్ల తోపాటు రాష్ట్ర నాయకులు , జిల్లానాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వెదిరే సికిందర్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించి వివిధ హోదాలు పొందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మండల నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి.ఆయన ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అసెంబ్లీ,లోకసభ ఎన్నికల్లో చాలా కష్టపడి పని చేశారని అన్నారు. యువ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వెన్ను ముఖలాంటి వారు వీరికి ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనీష్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండిగ బిక్షపతి, మంచాల మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల రాఘవ కురుమ, ఇబ్రహీంపట్నం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమండ్ల విష్ణు,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి అబ్రర్, యాచారం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయప్రకాశ్ పాశం,అబ్దుల్లాపూర్ మెట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల ప్రణీత్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నితిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సినీ... 

## కాంగ్రెస్ పరిస్థితి గురువింద గింజ సామెతలా ఉంది..



**శాసనసభ / హైదరాబాద్:** కాంగ్రెస్ పరిస్థితి గురువింద గింజ సామెత లా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను ఏడాదికాలంగా కాంగ్రెస్ అమలు చేయలేదన్నారు. అబద్ధపు ప్రచారాలతో బాధ్యత రహితంగా పని చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరు హామీలను పూర్తి అమలు చేస్తామని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ చతికీల పడిందన్నారు. వంద రోజులు పూర్తయ్యాయని.. 200 రోజులు దాటిపోయాయి.. ఎల్లుండితో 365 రోజులు పూర్తికానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏడాది తర్వాత వాళ్లకు మరోసారి జ్ఞాపకం చేసేందుకే బీజేపీ హైదరాబాదులో సభ నిర్వహిస్తుందని వెల్లడించారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తామని చెప్పారు.అలాగే దేశంలో బొగ్గు గనుల గురించి కిషన్ రెడ్డి మాట్లాడారు. భారత దేశంలో కోల్ సెక్టార్ అనేక సంస్కరణలు తెస్తున్నట్లు చెప్పుకొచ్చారు. “2014లో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టాక కోల్ సెక్టార్ మొత్తం పారదర్శకంగా నడుస్తోంది. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, పార్టీ కోశాధికారి ఒక తెల్ల కాగితంపై పేర్లు రాసి ప్రధాన మంత్రికి పంపేవారు. నచ్చిన వాళ్లకు ఇచ్చిన వాళ్లకు కోల్ మైన్స్ ను అప్పజెప్పేవాళ్లు. సుప్రీంకోర్టు ఆదేశాలతో కూల్ సెక్టర్లు అనేక సంస్కరణలను తీసుకువచ్చి పారదర్శకంగా ఆక్షన్ నిర్వహిస్తున్నాం. దేశ అవసరాలకు అనుగుణంగా కోల్ ప్రొడక్షన్ చేస్తున్నాం. రానున్న రోజుల్లో కోల్ ప్రొడక్షన్ పెంచి, ఇంపోర్ట్ కోల్ తగ్గించాలన్నది మా లక్ష్యం. ఈ ఏడాది 1080 మెట్రిక్ టన్నుల కోల్ ఉత్పత్తిని టార్గెట్ పెట్టుకున్నాం. పారదర్శకంగా కోల్ బ్లాక్ ల ఆక్షన్ నడుస్తుంది.” అని కేంద్ర మంత్రి వివరించారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 5 :** రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు,రాజవర్ధన్ రెడ్డి ఎలక్షన్ సుపరిటెండెంట్,కె.రఘు టెక్నికల్ మానేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి, సిపి ఐ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 7.5 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత.. గోషామహల్ స్టేడియంలో డిస్ట్రక్షన్



**శాసనసభ / హైదరాబాద్:** గోషామహల్ స్టేడియంలో నార్కోటిక్స్ వింగ్ ద్వారా పట్టుబడ్డ డ్రగ్స్ డిస్రక్షన్ కార్యక్రమం చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. NDPS ఆక్ట్ ప్రకారం నిబంధనలు మేరకు వీటిని సీజ్ చేశామన్నారు. 2,140 కేజీల గంజాయి, 3.8 కేజీల మహకల్ మాదకద్రవ్యాలు, 12669ఎంఎల్ హాష్ ఆయిల్, 540 అల్ప్రోజోళం టాబ్లెట్స్, 19.34 గ్రాముల కొకైన్, 4LSD బాటిల్స్, 177.75 గ్రాముల MDMA,70గ్రాముల ఒపియం పట్టుకున్నట్లు వివరించారు. నిందితులపై 208 కేసులు నమోదు చేసి.. వీటిని సీజ్ చేసినట్లు తెలిపారు. వీటన్నిటి విలువ 7.5 కోట్ల రూపాయలు ఉంటుందని వెల్లడించారు.. ఈ ఏడాది పట్టుకున్న మొత్తం పట్టుకున్న డ్రగ్స్ నీ ధ్వంసం చేయబోతున్నట్లు చెప్పారు. గత మూడేళ్లుగా 1200 కేసులు నమోదు అయ్యాయని.. పట్టుకున్న మాదక ద్రవ్యాలను మళ్ళీ ఎక్కడ వినియోగించకుండా ధ్వంసం చేశామన్నారు. సీఎం రేవంత్ డ్రగ్స్ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని గుర్తుచేశారు.. యువత చెడు పోకడలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వారికి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని సీపీ తెలిపారు. “ఈ డ్రైవ్ రానున్న రోజుల్లో కొనసాగిస్తాం.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే డ్రగ్స్ నీ కట్టడి చేస్తున్నాం.. సప్లై రూట్ లను డిటెక్ట్ చేస్తున్నాం.. రెండు నెలలుగా ఈ డ్రగ్స్ ఇష్యూస్ తగ్గుముఖం పట్టాయి.. అవగాహన కల్పిస్తున్నాం” అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

